## క్రీడా కారిణినికి మాజీ మంత్రి అభినందనలు

**సిద్ధిపేట, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి సిరి చందన ఇటీవల హనుమకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలల్లో షాట్ పుట్ విభాగంలో మూడవ స్థానం కాంస్య పతకం అందుకుంది. ఆదివారం సిద్దిపేట పట్టణం లోని బీఆర్ఎస్ పార్టీ



క్యాంప్ కార్యాలయంలో చందనతో పాటు వారి తల్లిదం డ్రులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రా వును కలిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు చందనను సన్మానించి, అభినందించారు. ఎల్లప్పుడు నా సంపూర్ణ సహకారం ఉంటుందని భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## మల్లిఖార్జున స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**కొమురవెల్లి, జనవరి5, ప్రభాతవార్త** ఆదివారం శ్రీ కొమురవెల్లి మల్లిఖార్జునస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తజనం పోటెత్తారు. ఒకే రోజు 15వేలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ ఈవో రామాంజనాయులు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు అధికారులతో



పర్యవేక్షించినట్లు సూచించారు. వచ్చిన భక్తులు స్వామి వారిదర్శనం అనంతరం ఎల్లమ్మ తల్లికి బోనాలు, పట్నాలు వేసుకుని అమ్మవారిని దర్శించుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మాదేవుని మల్లిఖార్జున్, ఆలయ పర్యవేక్షకులు సురేందర్, ఆలయ సిబ్బంది శ్రీరాములు, మధుకర్‌తో పాటు అర్చక బృధం, ఒగ్గు బృధంతో పాటు తదితరులు ఉన్నారు.



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

## సింగూర్ కెనాల్‌కు రాజనర్సింహా పేరు
### ఖరారు చేసిన రాష్ట్ర క్యాబినెట్

**పుల్‌కల్, జనవరి 5, ప్రభాతవార్త:** సింగూర్ కెనాల్‌కు మాజీ మంత్రి స్వర్గీయ శిలారపు రాజనర్సింహా (రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిలారపు దామోదర్ తండ్రి) పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ ప్రకటించింది. జిల్లాకు తలమానికంగా ఉన్న సింగపూరు ప్రాజెక్టును అంచెలంచెలుగా అభివృద్ధి పరుస్తూ రైతాంగానికి సాగునీరు అందేలా చేసిన ఘనత మంత్రి దామోదర్ చేసిన కృషి ఎనలేనిది. సింగూరు నీటిని సేద్యానికి అందించాలని దామోదర్ 102 రోజుల పాటు 2003లో జోగిపేటలో దీక్ష చేసిన విషయం పాఠకులకు విధితమే. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించిన సిలాపురం దామోదర్ వినతి మేరకు సింగూరు కెనాల్ నిర్మాణానికి 89.99 కోట్లను మంజూరు చేసి అభివృద్ధి పర్చారు. సింగూరు కెనాల్‌కు మాజీ మంత్రి స్వర్గీయ రాజనర్సింహా పేరును క్యాబినెట్ ఖరారు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. రాజనర్సింహా పేరును ఖరారు చేయడం పట్ల కాంగ్రెస్ చౌటకూరు మండల అధ్యక్షులు నత్తి దశరథ్, నాయకులు వర్కల రమేష్, రామాగౌడ్, కైసర్, ఆగమయ్య, నాగగౌడ్, నవీన్‌గౌడ్, పంతుల్ శ్రీనివాస్ ముదిరాజ్‌లు రాష్టీట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కెబినెట్‌కు కృజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు కోసం స్థల పరిశీలన



గ్రామస్థులతో మాట్లాడుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి

**కంగ్టి, జనవరి 5 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని సుక్కల్‌తీర్థ్ గ్రామంలో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనుల విషయంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి గ్రామాస్థులతో కలిసి ఆదివారం మాట్లాడారు. కంగ్టి మండలం సుక్కల్‌తీర్థ్ గ్రామ పరిధిలోని శివారులో గల నూతనంగా వేసేందుకు రోడ్డు నిర్మాణం గురించి గ్రామస్థులతో కలిసి చర్చించారు. ఇందుకు గాను రోడ్డు విషయంలో గ్రామస్థులు ప్రతి ఒక్కరు సహకరించాలని పి. చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో దామ నాగన్న మాజీ ఎంపీపీ, వైజ్యనాథ్ పాటిల్, శివాజీ పటేల్, పల్లవి పరశురాం, కిరునా యక్, మాజీ సర్పంచ్‌లు రాంకిషన్, లక్ష్మన్‌బాయి, సురేష్, మాజీ ఎంపిటీసీ బాలరాం, మైపతిరావు, రవి, ముంగిలాల్, రవీందర్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదు
### టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ

**గజ్వేల్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త**

అక్రిడేషన్లు తగ్గిస్తే ఊరుకునేదే లేదని జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ తెలిపారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఓ ప్రయివేటు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర కమిటి, జిల్లా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో జర్నలిస్టుల ఆరోగ్యం కొరకు 35కోట్ల సీఎం ఆర్ఎఫ్ నిధులను కేటాయించడం జరిగిందని, ఉమ్మడి రాష్ట్రంలో కోటి రూపాయలు అన్న బడ్జెట్‌ను వంద కోట్లకు తీసుకెళ్ళిన ఘనత నాటి ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల మంది జర్నలిస్టులకు శిక్షణ శిబిరాల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని పెంచడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ దేనని అన్నారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గ టీయూడబ్ల్యూజే కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గరిదాస్ నవీన్ కుమార్, ప్రధాన అధ్యక్షునిగా మీర్జా అహ్మద్ బేగ్, కార్యదర్శిగా సాయిబాబాలు ఎన్నికయ్యారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**నర్సాపూర్ జనవరి 5. ప్రభాతవార్త :** పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ లో ఆదివారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. నర్సాపూర్ పట్టణానికి చెందిన ఎద్దు రవి (36) సంవత్సరాలు అనే యువకుడికి గత కొన్ని సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతుండడంతో వివిధ ఆస్పత్రులలో చికిత్స చేయించుకున్నప్పటికీ కడుపు నొప్పి తగ్గలేదు అయితే తరచూ ఈ విషయమై భార్యతో తన బాధను చెప్పుకునే వాడన్నారు. ఈమేరకు జీవితం పై విరక్తి చెందిన రవియాదవ్ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మల్పర్తి చెరువు వద్ద కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని భార్య కు ఫోన్ చేసి చెప్పినట్లు తెలిపారు. ఈమేరకు వెంట వారు ఫోన్ కట్ చేసి ఈ విషయమై రవి భార్యకు అతని కుటుంబ సభ్యులకు చెప్పడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూసి సరికి పురుగుల మందు తాగి స్పృతప్పి పడిపోయి ఉన్నాడని తెలిపారు. ఈమేరకు వారు వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఆకనకడి ఆసుపత్రిలో ఎద్దు రవి చికత్సి పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. మృతుడి కుటంభ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

# నిఘా నీడలో దొంగల హల్‌చల్!

### వరుస దొంగతనాలతో బెంబెలెత్తుతున్న ప్రజలు
### దొంగలను పట్టుకోవడంలో పోలీసులు విఫలం



మద్దూరు మండల కేంద్రంలో స్కూల్ ప్రాంగాణంలో పని చేయని సీసీ కెమెరాలు

**ధూళిమిట్ట మద్దూరు, జనవరి 5, ప్రభాతవార్త**

చిక్కము దొరకము అనే ధోరణీలో దొంగలు మద్దూరు, దూళిమిట్ట మండలాల్లో వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు సవాల్‌గా మారారు. గతంలో సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యత అధికారులు ప్రజలకు తెలియజేస్తూ ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం అని ఏదైనా సంఘటన జరిగినప్పుడు గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని (నేను సైతం) అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి మండలాల్లో కెమెరాలు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొత్తలో పర్యవేక్షణ బాగానే ఉన్నా కాలక్రమేనా లేక అధికారుల పర్యవేక్షణ లోపించా మరమ్మత్తులు చేయలేక అక్కడక్కడ నిద్రలోకి నిఘా నేత్రాలు వెళ్ళిపోయాయి. ఈ మధ్య కాలంలో మద్దూరు, దూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాల దేవాలయాల్లో వరుస దొంగతనాలు జరిగాయి. అదే విధంగా రైతులు వారి వ్యవసాయ క్షేత్రాల వద్ద నిలుపుకున్న ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగలు ఎత్తుకెళ్ళారు. దీంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసిన ఇప్పటి వరకు



ట్రాక్టర్‌లో బ్యాటరీని ఎత్తుకెళ్ళిన దొంగలు (ఫైల్)

పట్టుకోలేదని మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాలు సరిగా పని చేయకపోవడం వాటిని పర్యవేక్షించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఈ దొంగతనాలు ఎక్కువయ్యాయని పలువురు చెప్పుకుంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఏడాదిగా ఈ ప్రాంతంలో చోరీలు చాలా వరకు జరుగుతున్నా దొంగలను పట్టు కోవడంలో అధికారులు విఫలమయ్యారనే తెలుస్తుం ది. ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దొంగ తనాలు ఎక్కువయ్యాని జిల్లా అధికారులు స్పందించి సీసీ కెమెరాల పర్యవేక్షణ, దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు కోరుతున్నారు.



పూజలందుకుంటున్న వనదుర్గా భవాని మాత, భక్తుల సందడి

## ఏడుపాయల్లో భక్తుల జాతర

**పాపన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరనతో మార్మోగింది. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది రవి వీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

### భక్తురాలి మోడలోని బంగారు పుస్తెల తాడు చోరీ

**పాపన్నపేట, జనవరి 5, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాతను దర్శించుకునేందుకు వచ్చిన భక్తురాలి మెడల్లోంచి బంగారు పెస్తుల తాడు చోరికి గుఐన సంఘటన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయ పరిసరాల్లో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... కామారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లికి చెందిన దేశాయిపేట స్రవంతి తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సాయంత్రం ఆలయానికి చేరుకుంది. రాత్రి సమయంలో స్థానిక హరిత హోటల్ సమీపంలో ఉన్న సిద్ధం శీను సత్రంలో కుటుంబ సభ్యులతో కలిసి స్రవంతి నిద్రిస్తుండగా అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సత్రంలోకి ప్రవేశించి స్రవంతి మెడలో ఉన్న 2 తూలా బంగారు పుస్తుల తాడును ఎత్తుకెళ్లిపోయారన్నారు. నిద్రలోంచి మేలుక వచ్చిన స్రవంతి తన మెడలో పుస్తెల తాడు కానరాకపోవడంతో విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా పోలీసులకు సమాచారం అందించారు. స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

# విద్యార్థుల ఆరోగ్యపై శ్రద్ధ తీసుకోవాలి

**రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న మంత్రి

**హుస్నాబాద్‌టౌన్, జనవరి5, ప్రభాతవార్త**

విద్యార్థుల ఆరోగ్య పరమైన అంశాలలో ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆదివారం రోజున పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలకల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు 40శాతం డైట్ చార్జీలు పెంచిన తర్వాత హాస్టల్‌లలో అమలవుతున్న కామన్ డైట్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గుర్తించాలని తల్లితండ్రులను వొదిలి వచ్చి దూరంగా ఉంటున్న ప్రతీ విద్యార్థికి ఉపాధ్యాయులే తల్లితండ్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాలలో ఇంటర్ వరకే ఉంది డిగ్రీ కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడంతో వెంటనే స్పందించిన మంత్రి మైనారిటీ సంక్షేమశాఖ స్పెషల్ సెక్రటరీతో పాటు ముఖ్యమంత్రి సెక్రటరీలతో విద్యార్థులకు మాట్లాడించారు. విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లో రానించి ప్రభుత్వానికి, కన్న తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

### బిసి హాస్టల్‌ను తనిఖీలు చేసిన మంత్రి

పట్టణంలోని బిసి సంక్షేమ వాఖ బాలర ఫ్రీ మెట్రిక్ హాస్టల్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం సాయత్రం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల ప్రకారం కామన్‌డైట్ అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోగా హాస్టల్‌లో ఉంటున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా త్వరలోనే వారి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

# పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు**

**పటాన్‌చెరు, జనవరి 5, ప్రభాతవార్త:** కార్మిక, కర్షక, ప్రజాసమస్యలు పరిష్కారం అవ్వాలంటే ఉద్యమాలు, పోరాటాలతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అధ్యక్షతన జరిగిన 2కే రన్ లో మహాసభల వర్కింగ్ ప్రెసిడెంట్ జే మల్లికార్జున్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రామచంద్రపురం లోని అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన టూ 2కే రన్ ను ఆయన ప్రారంభించారు. రన్ లో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం అవుతాయే తప్ప పాలకుల దయ దాక్షిణ్యాల పైన కాదని ఇప్పటికే అనుభవంలో రుజువైందన్నారు. 10 ఏండ్ల టిఆర్ఎస్ పాలను తిరస్కరించి మన కష్టాలు తీరుస్తారని కాంగ్రెస్ కు పట్టం కడితే ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా కార్మికుల కనీస వేతనాలు పెరగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అంతకు ముందున్న రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలతో కొట్లాడడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నాయకత్వం కలిస్తే సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సంవత్సరం దాటిపోతున్నప్పటికీ పరిష్కరించక పోగా, ఒక్క రూపాయి కూడా పెంచకుండా పాత బేసిక్ లోకీ పాత డీఏ ను కలిపి కొత్త బేసిక్ ను తయారు చేసిందని, ఒకరకంగా చెప్పాలంటే కార్మికుల శ్రమను అపహాస్యం చేయడమేనని, కోటి మందికి వర్తించేటువంటి కనీస వేతనాలను పరిష్కరించకుండా ఈ కార్మిక వర్గానికి ఏం మేలు చేసిండో చెప్పాలని ప్రశ్నించారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఏకంగా కార్మిక వర్గం పైనే దాడి చేస్తుందని 49 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిందని, గెజిట్ చేసే విధంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇదే జరిగితే కార్మిక హక్కులు పోయి, సంఘం పెట్టుకునే హక్కు లేక పోతే, కనెక్టింగ్ భారిగనింగ్, కనీస వేతన ఒప్పందం జరగకపోతే, సమిష్టి వేరసాల హక్కులు లేకపోతే కార్మిక వర్గం పరిస్థితి ఏంటని అన్నారు. ఇప్పటికే పర్మినెంట్ ఉద్యోగాలు పోయాయని, కొంతకాలం కాంటాక్ట్ వ్యవస్థను నడిపారని, ఇప్పుడు అప్రెంటిస్ విధానం తీసుకొస్తున్నారని దీనికి సిల్క్ డెవలప్మెంట్ పేరు పెడుతున్నారని, ఎవరికి కావాలి ఈ సిల్క్ డెవలప్మెంట్ ఉపాధి. కార్మికుడికి కావాలి జీవనోపాధి, కుటుంబాలు బతకాలి, శాశ్వత ఉపాధి కావాలి, శాశ్వతం ఉద్యోగాలు కావాలి కానీ ఉద్యోగాలు కల్పించలేని స్థితిలో కేంద్రంలోని ప్రభుత్వం పరిపాలన చేస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కొల్లగొట్టుకోండని ఆదాని, అంబానీలకు మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఆరోపించారు. కార్మిక వర్గం కోసం ఎవరు నిలబడుతున్నారో, కార్మికుల హక్కుల కోసం అఘోరాత్రులు నిరంతరం కార్మిక వర్గ ప్రయోజనాలే తమ ప్రయోజనాలుగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఎం అని, అలాంటి పార్టీకే మీ అండదండలు ఉండాలన్నారు. శ్రమ శక్తిని, శ్రమకు ఉన్న విలువను కాపాడుకుందామని, శ్రమ ఆధిపత్యం ఉండాలే తప్ప.. పెట్టుబడి ఆధిపత్యం ఉండకూడదని, శ్రామికుడే పాలకుడు కావాలని, శ్రామికుల రాజ్యం రావాలని దీనికి ఎర్రజెండా తోనే సాధ్యమవుతుందన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి కార్మిక కర్షక ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, ఎం శ్రీనివాస్, బంగారు రాజు, వెంకటేశ్వరరావు, సదాశివరెడ్డి, శ్రీనివాస్, నాగప్రసాద్, రాములు, రాజు, మణిరాజ్, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్, చక్రధర్ సింగ్, రామకృష్ణ, నర్సింలు, వీరస్వామి పాల్గొన్నారు.



2కే రన్ ప్రారంభిస్తున్న దృశ్యం

# అక్రమంగా రాళ్ల దందా.. అడ్డగోలుగా సంపాదన

### అధికారుల పర్యవేక్షణ కరువు

**అల్లాదుర్గం, జనవరి 5, ప్రభాతవార్త:** అక్రమార్కులు అక్రమంగా డబ్బులు జమచేసుకుంటున్నా అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు ఆందోళన, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అక్రమంగా రాళ్ల దందా కొనసాగుతూన్న పట్టించుకునే అధికారులు కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు.

మండల పరిధిలోని రాంపూర్, సీతానగర్, కాయితంపల్లి అప్పాజిపల్లి, నీలకంఠపల్లి, రెడ్డిపల్లి తదతర గ్రామాల శివారులోని ప్రభుత్వ భూముల్లో, అడవి ప్రాంతాల్లో పెద్ద పెద్ద బండరాళ్లను పగలకొట్టి ఇతర ప్రాంతాలకు యదేశ్చగా తరలిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదించుకుంటున్నారు. అక్రమంగా రాళ్ల దందా కొనసాగుతున్నా అధికారులు అటువైపు వెళ్లి అడ్డుకున్న పాపాన పోలేదని, అధికా రులు చేతులు తడిసినందునే అధికారులకు రాళ్లను పిండిచేస్తున్న శబ్దాలు వినిపించడం లేదని ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

161వ జాతీయ రహదారి పక్కనే అక్రమ దందా కొనసాగు తున్నా మైనింగ్ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ దందాతో ప్రభుత్వ ఆదాయా నికి గండి పడుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉంది.



రాంపూర్ గ్రామ శివారులో అక్రమంగా బండరాళ్లను పగలగొట్టిన దృశ్యం



నీలకంటిపల్లి శివారులో పెద్ద పెద్దరాళ్లను పగలగొట్టిన దృశ్యం

**అనుమతులు లేకుండా రాళ్లను తరలిస్తే చర్యలు**

మండల పరిధిలోని రాంపూర్, సీతానగర్, అప్పాజిపల్లి, కాయిదంపల్లి, రెడ్డిపల్లి, నీలకంఠపల్లె తదితర గ్రామాల శివారులో అక్రమంగా రాళ్ల దందా కొనసా గుతున్న విషయాన్ని ప్రభాతవార్త తహసీల్దార్ మల్లయ్య దృష్టికి తీసుకుపోగా రెవిన్యూ కార్యాలయం నుంచి రాళ్ల తరలించేందుకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదని తహసీల్దార్ మల్లయ్య పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా రాళ్లను తర లిస్తే ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే
### ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

**పటాన్చెరు, జనవరి 5, ప్రభాతవార్త:** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన చిన్న ఘనపూర్ బీఆర్ఎస్ నాయకులు



బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 5 ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి కృషితో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు చిన్న ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. ఆదివారం కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామానికి చెందిన దిబ్బనూరు నర్సింలుకు రూ. 23,500, పందుల పోచయ్యకు రూ. 18 వేలు, బనావత్ గీతకు రూ. 11,500 వేల రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సీడీసీ చైర్మన్ సూరెగారి నరేందర్ రెడ్డి, ఏడుపాయల మాజీ డైరెక్టర్ బాగా రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజా గౌడ్, సొసైటీ డైరెక్టర్లు మల్లేష్, సోమ నర్సింలుల కుటుంబ సభ్యులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పచ్చడి విఠల్ రెడ్డి, రత్నయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకట్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి



భద్రతా నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి

**కొల్చారం, జనవరి 5 ప్రభాతవార్త:** వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి చౌరస్తా సమీపంలో టీ జంక్షన్ వద్ద మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వాహనదారులకు, ప్రజలకు ప్రమాదాల నివారణపై, రోడ్డు భద్రతా నిబంధనలపై సీఐ రాజశేఖర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. మానవ తప్పిదం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి రావొద్దని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియా, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## గుమ్మడిదలలో గడ్డివాము దగ్ధం



బాధిత రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, జనవరి 4 ప్రభాతవార్త:** గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ఆదివారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు విషయాన్ని తెలుసుకున్న సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు సహాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, రైతులు ు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



: మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కొల్చారం గ్రామ మున్నూరు కాపు సంఘం జిల్లా కోశాధికారి చౌరిగారి చిన్న నర్సింలు ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం సభ్యులతో కలిసి వారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవన్నగారి శేఖర్, నింగొళ్ల కిష్టయ్య, చౌరిగారి సంతు, పెద్దపురం అశోక్, చౌరిగారి ప్రవీణ్, తిమ్మన్న గారి శ్రీధర్, చౌరిగారి భాస్కర్, తిమ్మన్నగారి నారాయణ, చౌరిగారి కిషన్, చౌరిగారి నాగభూషణం, జోగిపేట సిద్ధిరాములు, చౌరిగారి శివ, వడ్ల ప్రభాకర్, మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు

## ఘనంగా సుదర్శన హవనం

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవాలయంలో ఆదివారం సుదర్శన హవనం ఘనంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఆలయంలో గత పది సంవత్సరాలుగా ప్రతినెల మొదటి ఆదివారం సుదర్శన హవనం జరిపిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన హోమ స్థలిలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య హవనం వైభవంగా జరిగింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రతినెల ఇక్కడ సుదర్శనహవనం నిర్వహిస్తున్నామని ధర్మకర్తలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి హోమాన్ని తిలకించి ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

### తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవియన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవియన్ రెడ్డి

**జహీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి పడ్డ పెంగింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆదర్శనగర్ కమిటి హాల్‌లో అసద్‌గంజ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తపస్ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి గజ్జాడ నరసింహారెడ్డి పదవి విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభకు ఏవియన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంఈఓ బసవరాజ్, తపస్ రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల నాయకులు హనుమంతరావు, నవాత్ సురేష్, దత్తాత్రి, అడివప్ప, భాస్కర్, సునార్ రమేష్, గోపాల్, విజయలక్ష్మి, తుకారాం, సరస్వతి,సాయిరెడ్డి, విఠల్‌రెడ్డి, ఆర్ఎస్ఎష్ మెదక్ విభాగ్ సహ కార్యవాహ నర్సింలు, డాక్టర్ సురేష్ కులకర్ణి, తుక్కప్ప, చంద్రకాంత్, శ్రీపాల్ విజయ్‌కుమార్, మల్లయ్యస్వామి, మొగులయ్య, చంద్రశేఖర్, అన్నపూర్ణ కృష్ణ, మోహన్ కృష్ణ, రాము, యాదయ్య, రమేష్ నాయక్, తుకారాం, శ్రీవర్ధన్, జగదీష్, మచ్చేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు కార్యకర్తలే కీలకం

### ఆమ్‌ఆద్మీ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు రాజేశ్వర్

**సంగారెడ్డిమున్సిపాలిటి జనవరి 5, ప్రభాతవార్త :** పార్టీ పటిష్టతకు కార్యకర్తలే కీలకమని సంగారెడ్డి జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలకు చెందిన కొందరు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆత్మీ పార్టీని బలోపేతం చేయడానికి ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పార్టీ పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి మాట్లాడుతూ అమ్ ఆద్మీపార్టీలో చేరడానికి మహిళలు, యువకులు విద్యావంతులు ఎక్కువగా ఆసక్తి చెబుతున్నారని అన్నారు. పార్టీ పటిష్టతకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో లక్ష్మి, శోభా, గీతా, ప్రమీల, చంద్రకళ రమాదేవి, నిర్మల, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా వేదాంత్ మౌర్య

**అల్లాదుర్గం, జనవరి 5, ప్రభాతవార్త:** సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులుగా మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ వేదాంత మౌర్యను నియమించారు. హైద్రాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోసి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటిని ఆదివారం భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటి సభ్యులు జె రవి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. గత 12 సంవత్సరాలుగా పని చేస్తున్న వేదాంత మౌర్యను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల పలువురు అభినందించారు. తనపై ఉంచిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తానని హామి చేశారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన



రోడ్డు ప్రమాదాల గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**శివ్వంపేట, జనవరి 05 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆటో డ్రైవర్లకు ఎస్పీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన శివ్వంపేట ఆటో డ్రైవర్లకు బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదాల గురించి ఏఎస్ఐ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్లు ఆటోనడుపుతున్నప్పుడు నియమ నిబంధనలను పాటించాలని రోడ్లపై జరిగే ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని అతి వేగంగా నడప రాదని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సంలో ఎమ్మెల్యే



**రామచంద్రాపురం, జనవరి 5, ప్రభాతవార్త:** తెల్లాపూర్‌లో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు అభ్యుదయ రైతు పురస్కారం

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుషాపూర్‌కు చెందిన ప్రకృతి సేద్య రైతు పిట్టల శ్రీశైలంకు అభ్యుదయ రైతు పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఆదివారం విజ్ఞాన్ యూనివర్సిటీ, రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో సేవలు అందిస్తున్న పలువురికి అవార్డులను అందజేశారు. పిట్టల శ్రీశైలం ఆర్గానిక్ పద్దతిలో కూరగాయలు, పండ్ల సాగుచేస్తుండటంతో ఆయనకు అభ్యుదయ రైతు పురస్కారంకు ఎంపిక చేశారు. ఈమేరకు ఏపీ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెంనాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయు, విజ్ఞాన్ వర్సిటీ చైర్మన్ లావు రత్తయ్య, రైతు నేస్తం పౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ ఎడవల్లి వెంకటేశ్వరరావుల చేతుల

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేస్తున్నఎమ్మెల్యే



సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేస్తున్నఎమ్మెల్యే మాణ

**జహీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** మండలానికి చెందిన 6 గురికి ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. అల్గోల్ గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డికి 19వేల 500, శేకాపూర్ గ్రామానికి చెందిన పరివన్ బేగంకు 60వేలు, లచ్చనాయక్ తండాకు చెందిన చవాన్‌కావేరికి 60వేలు, బూచినెల్లికి చెందిన రవి కుమార్‌క 33వేలు, సత్వార్ గ్రామానికి చెందిన రుక్మిణికి 12వేల 500 రూపాయలు, హోతి(బి) గ్రామానికి చెందిన బాదితుడికి 15వేల రూపాయల ఎల్‌ఓసిలను ఎమ్మెల్యే మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందచేశారు. ఈకార్యక్రమంలో నాయకులు హిరు రాథోడ్, అమిత్‌కుమార్, వహీద్, మోహన్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, చంద్రకాంత్‌ెండ్డి, పర్వేజ్, గోవిందరెడ్డి, శ్రీనివాస్, అనిల్, చల్ల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీశైలం, ఝరాసంగం, జనవరి 5, ప్రభాతవార్త: 23

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంవత్సరాల క్రితం 2001-02 విద్యా సంవత్సరంలో మండలంలోని కుప్పాగన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. నాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. నాటి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరేసుకుని సంతోషంగా ఉల్లాసంగా రోజును గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, వీరరెడ్డి, మారుతి, మహేశ్వర్, పూర్వ విద్యార్థులు శశికళ, మాధురి, రుక్కమ్మ, స్వరూప, సువర్ణ, సంగీత, సతీష్, వేణు, హనుమంత్, నరేష్, రాజు, గోపాల్ పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీలో సహస్రకు బహుమతి

**ఘట్‌కేసర్, జనవరి5, ప్రభాత వార్త** భగవద్గీత పోటీలో ఘట్‌కేసర్‌కు చెందిన సహస్రకు మొదటి బహుమతి లభించింది. ఆత్మబోధపీఠం-గీతామందిర్ వ్యవస్థాపకులు శ్రీసదానందయోగీశ్వర్లు ఆధ్వర్యంలో జనగాంలో హరేరామ హరే కృష్ణ నామ సంకీర్తన సప్తాహం ఈనెల 4 నుంచి 11 వరకు జరుగుతున్నది. నామసంకీర్తన భక్త బృందంచే నిర్వహిస్తున్న భగవద్గీత పోటీలో ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన భజన శంకర్ మనువరాలు సహస్రకు మొదటి బహుమతి రాగా వైష్ణవికి మూడవ బహుమతి అందుకున్నారు. ఈమేరకు ఇద్దరు బాలికలకు నగదు బహుమతులు అందించి బాలిక అభినందించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ టౌర్నమెంట్



: జహీరాబాద్‌లో క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంతంలో క్రీడాకారులను ఉత్సాహ పర్చేందుకు పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ టౌర్నమెంట్‌ను సామాజిక వేత్త కీజర్ యాపై ఆదివారం క్రికెట్ క్రీడాకారులతో కలసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐజాజ్‌ఖాన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా యువకుల కొరకు కీజర్ యాపై 3వ మారు టౌర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. టోర్ని ప్రారంభంలో షా సిసి బార్కస్, జై సేవాలాల్ జట్లు తలపడగా జై సేవాలాల్ జట్టు 40 పరుగుల తేడాతో షా సిసి బార్కస్ జట్టును చిత్తు చేసింది. క్రికెట్ పోటీలను తిలించేందుకు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేరింతలు, చప్పట్లు కొడుతండా పోటీలు రసవత్తంగా కొనసాగాయి. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, గుంజోటి మాజీ ఎంపిటిసి సభ్యులు బొమ్మ దేశెట్టి, ఆహ్వాన కమిటి చైర్మన్ రాములు నేత, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్త, నాయకులు అదం యాపై, అబుద్ యాపై, తహాయపై, నిర్వాహక కమిటి అధ్యక్షులు సంతోష్ గుప్త, జ్యోతి పండల్, తులసీదాస్ గుప్త, అప్పం శ్రవణ్, అప్సర్ దిల్‌దార్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ షోయబ్, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జి సయ్యద్ మహబూబ్ అలీ, పట్లోళ్ల నాగిరెడ్డి, అసెంబ్లి అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, చందు, మోయిన్, రాకేష్, పబ్బతి రాధికరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**చిన్నశంకరంపేట, జనవరి 5, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి కొర్విపల్లి శివారులో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్నశంకరంపేట పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో వంటమనిషిగా పనిచేసే బిక్షపతి తన ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా కొర్విపల్లి వద్దకు రాగానే గేదే అడ్డు రావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో కిందపడ్డాడు. బిక్షపతికి తీవ్రగాయాలు కాగా క్షతగాత్రుడిని అంబులెన్స్ సహయంతో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కమ్మేసిన పొగ మంచు



గవ్వలపల్లి చౌరస్తా వద్ద పొగ మంచు

**చిన్నశంకరంపేట, జనవరి 5, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలాన్ని ఆదివారం పోగ మంచు కమ్మేసింది. ప్రధాన రహదారిపై సైతం పొగమంచు కమ్ముకొని ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్ల మధ్యలో సైతం మంచు కమ్మేసింది. ముఖ్యంగా గవ్వలపల్లి చౌరస్తా వద్ద పోగ మంచు ఊటి అందాలను తలపించింది. దీంతో కొంత మంది మంచును ఆస్వాదిస్తున్నారు. పొగ మంచు ప్రభావంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం లైట్లు వేసుకొని ప్రయాణించారు. మంచు దాటికి అక్కడక్కడా చలి మంటలు వేసుకొని జనం సేదతిరుతున్నారు. ఉదయం 9 అయిన మంచు ప్రభావం తగ్గలేదు. వృద్దులు, పిల్లలు చలి తీవ్రతకు ఇంట్లో నుండి బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు.

## గంజాయి స్వాధీనం:నిందితుడి అరెస్టు



ఎండు గంజాయిని నిందితుడిని పట్టుకున్న దృశ్యం

**పటాన్చెరు, జనవరి 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలంలో ఇస్నాపూర్ గ్రామ పరిధిలో ఒ ఇంట్లోఎండు గంజాయిని అమ్ముతున్నడన్న నమ్మదగినసమాచారంతో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ మెదక్ డివిజన్ అధికారులు ఆ ఇంటిపై దాడి చేసి ఒడిస్సా రాష్ట్రానికి చెందిన దీపక్ కుమార్ బెహరా నుండి సుమారు896 గ్రాముల ఎండు గంజాయిని స్వాదినం చేసుకొని కేసు నమోదు చేసి సంగారెడ్డి జిల్లా జైలుకు అతన్ని రిమాండ్ తరలించారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్



: వాహనదారులకు అవగాహన కలిస్తున్న ఎస్ఐ శంకర్

**పెద్ద శంకరంపేట, జనవరి 5 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్ అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలని, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఫోర్ వీలర్ దారులు సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాన్ని డ్రైవింగ్ చేయాలన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. హైవేపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్క వాహనదారుడు పాటించాలన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారిద్దామన్న నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీతతో పాటు పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో మెదక్ విద్యార్థుల ప్రతిభ



**మెదక్, జనవరి 5 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని జీకేఆర్ గార్డెన్స్‌లో ఆదివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను రెంజూకీ షోటోకాన్ కరాటే వారు నిర్వహించినట్లు కరాటే మాస్టర్ రెంజూకీ షోటోకాన్ వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ మాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు సుమారు 2 వేల మంది విద్యార్థులు హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, సిద్దిపేట తదితర జిల్లాల నుండి పాల్గొన్నారని తెలిపారు. ఈ కరాటే పోటీలలో ప్రతిభ కనపరచిన మెదక్ విద్యార్థులు.

. బాలికల విభాగంలో యశ్విత రాజ్, సాన్విక, హన్విత, నిజగ్న, పూజిత, సుహాసినికా, పృథ్వికా, చందన, హర్షియా, తణ్మయి, షణ్మయి, సహన, శ్రేష్ఠ, అనన్య, గౌసేయ, హర్షిత, విలసిని ధన్వి, మనోజ్ఞ, సుష్మ శ్రీ, చైతన్య శ్రీ, బాలుర విభాగంలో మనీందర్, సాత్విక్, అరమాన్, ఆయన్, ఇషాన్, నాగ సాకేత్, భీమ్ రావు, హనీ ప్రిన్స్, సాయి వరక్షిత్, అభినందన్, హుసేన్, శివాసత్య, అర్షద్, సాయి చరణ్, హనుష్క చారి, కనీష్క చారి, విహాన్, క్రిష్, ప్రణయ్‌లు వివిధ విభాగాలలో బంగారు పథకాలు సాధించినట్లు తెలిపారు. మెదక్ జిల్లా టీమ్ మొత్తం 500 పాయింట్లతో మొట్టమొదటిగా నిలిచిందని వారు తెలిపారు. అమ్మాయిలు కరాటే నేర్చుకోవడం ఈ రోజుల్లో చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్స్ ప్రతాప్ సింగ్, చంద్ర శేఖర్, నాగేంద్ర, బాలకృష్ణ, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

